# MAQDOOM BIRTH ANNIVERSARIES (2021 - 2022)

## కవి యాకూబ్‌కు మఖ్దూం అవార్డు



కారేపల్లి–నవభూమి: ప్రతిష్ఠాత్మకమైన 'సిటీ కాలేజి మఖ్దూం మొహియుద్దీన్ జాతీయ అవార్డు'కు ప్రముఖ కవి, విమర్శకుడు యాకూబ్ ఎంపికయ్యారు. అవార్డు కమిటీ కన్వీనర్ డాక్టర్ విప్లవ్ దత్ శుక్లా బుధవారం ఈ విషయం తెలిపారు. అవార్డు కింద యాకూబ్‌కు రు.10 వేల నగదు, ప్రశంసాపత్రం ప్రదానం చేస్తారు. యాకూబ్ కారేపల్లి మండలం రొట్టమాకురేవు గ్రామానికి చెందినవారు.

## కవి యాకూబ్‌కు మఖ్ధూమ్ మొహియిద్దీన్ పురస్కారం



ప్రజాపక్షం/కారేపల్లి : ప్రముఖ కమ్యూనిస్ట్ నాయకుడు, ప్రముఖ కవి మఖ్ధూమ్ మొహియిద్ధీన్ పేరిట సిటీ కాలేజీ నెలకోల్పిన "నేషనల్ అవార్డు"కు ప్రముఖ కవి, విమర్శకులు డా,, యాకూబ్ ఎంపిక అయ్యారని అవార్డు కమిటి నిర్వాహకులు డా. విప్లవదత్ శుక్లా, డా. కోయి కోటేశ్వర రావులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16న ప్రభుతం సిటి కళాశాల (స్వయం ప్రతిపత్తి) ప్రిన్సిపల్ డా. పి బాలభాస్కర్ అధ్యక్షతన జరగనున్న సభలో ఉస్మానియా విశ్వవిద్యాలయం వైఎస్ ఛాన్సలర్ అచార్య డి. రవీందర్, సరస్వతి సమ్మాన్ పురస్కార గ్రహీత, ప్రముఖ కవి కె. శివా రెడ్డి చేతుల మీదుగా యాకూబ్‌కు ఈ అవార్డు అందుకోనున్నార న్నారు. ఈ సభలో ప్రముఖ సినీ దర్శకులు ఎన్.శంకర్ పాల్గోన

## కవి యాకూబ్‌కు అవార్డు

### 'మఖ్దూం మొహియుద్దీన్ నేషనల్' పురస్కారానికి ఎంపిక



దిశ, చార్మినార్ : ప్రముఖ కవి, విమర్శకుడు డాక్టర్ యాకూబ్‌ను ప్రతిష్ఠాత్మక 'సిటీ కాలే జి మఖ్దూం మొహియుద్దీన్ నేషనల్ అవార్డు –2021' వరించింది. జ్యూరీ కమిటీ ఈ అవార్డుకు ఏకగ్రీవంగా యాకూబ్ ను ఎంపిక చేసిందని అవార్డు కమిటీ కన్వీనర్ డాక్టర్ విప్లవ్ దత్ శుక్లా బుధవారం తెలిపారు. కవిగా, విమర్శకునిగా, పరిశోధకునిగా గత మూడుదశాబ్దాలుగా సాహిత్య రంగంలో యాకూబ్ చేసిన విశేషమైన సాహిత్య సేవను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశామని వెల్లడించారు. సామాజిక మాధ్యమాల ద్వారా యువతీయువకుల్లో, విద్యార్థు ల్లో సృజన చైతన్యాన్ని రగిలించి వారు కవులుగా, రచయితలుగా రాణించడానికి యాకూబ్ అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రవహించే జ్ఞాపకం, సరిహద్దురేఖ, ఎడతెగని ప్రయాణం, నదీమూలం లాంటి ఆ ఇల్లు, తీగలచింత వంటి కవితా సంకలనాల ద్వారా ప్రభావశీలమైన కవిగా విమర్శకుల ప్రశంసలు అందుకున్నారని చెప్పారు. అవార్డుతో పాటు ప్రశంసాపత్రం, పది వేల నగదు అందజేస్తారు.

# కవి యాకూబ్‌కు ప్రసిద్ధ కవి ముఖ్దుమ్ మోహియుద్దీన్ అవార్డ్



**నవతెలంగాణ-కల్చరల్**

ప్రముఖ కవి యాకూబ్‌కు ప్రసిద్ధ కవి, జర్నలిస్ట్ ముఖ్దుమ్ మోహియుద్దీన్ జాతీయ అవార్డ్ కు నగరం లోని సిటీ కాలేజీ అవార్డ్ కమిటీ ఎంపిక చేసింది. కమిటీ కన్వీనర్ డాక్టర్ విప్లవ్ దత్ శుక్ల ఒక ప్రకటనలో 2019 లో ఏర్పాటు చేసిన ఈ అవార్డ్ ను గతంలో డాక్టర్ ఎస్. వీ. సత్యనారాయణ, సుద్దా ల అశోకతేజ అందుకొన్నారని తెలిపారు. 2021 వత్సరనికి యాకూబ్ ను ఎంపిక చేశామని, అవార్డ్‌గా పదివేలు నగదుతో పాటు ప్రశంసా పత్రం బహుకరి స్తామని తెలిపారు. యాకూబ్ కవిగా, విమర్శకునిగా మూడు దశాబ్దాలుగా తెలుగు సాహిత్య సేద్యం చేస్తున్నారని, కవి సంగమమం సామాజిక మాధ్యమం ద్వారా ఎందరో నూతన, ఔత్సాహిక కవులను ప్రోత్సాహిస్తున్నారని శుక్ల ఆ ప్రకటనలో తెలిపారు.

నవతెలంగాణ Thu, 09 September 2021
https://epaper.navatelangana.com/c/63001197

# ప్రొఫెసర్ యాకూబ్‌కు అవార్డు



**చార్మినార్, న్యూస్‌టుడే:** ప్రతిష్టాత్మక సిటీ కాలేజ్ మఖ్దూం మొహినుద్దీన్ జాతీయ అవార్డుకు ప్రముఖ కవి, విమర్శకుడు, సిటీకాలేజ్ తెలుగు విభాగం విశ్రాంత అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ యాకూబ్ ఎంపికయ్యారు. మూడు దశాబ్దాలుగా సాహిత్యరంగంలో సేవకు గానూ ఆయనను సిటీ కాలేజ్ జ్యూరీ కమిటీ ఎంపిక చేసినందని కమిటీ కన్వీనర్ విప్లవదత్ శుక్లా బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అవార్డుతోపాటు ప్రశంసా పత్రం, రూ.10 వేల నగదు ప్రదానం చేస్తామన్నారు.